## తాతా నిఖిల్ చౌదరికి నివాళులు

- నిఖిల్ చిత్రపటానికి కలెక్టర్, పలువురు ప్రముఖుల సంతాపం
- బాధిత కుటుంబానికి పరామర్శ



3 లో

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం 22, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఖమ్మంను అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

- పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.టి.శ్రీనివాసరావు
- అవినీతి, వరకట్నం, భ్రూణ హత్యల నివారణపై అవగాహనా సదస్సు



(ఖమ్మం-కెరటం న్యూస్) :

**ఖమ్మం జిల్లాని** అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఇందుకై ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.టి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఐడిఓసిలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు అవినీ తి, వరకట్నం, భ్రూణ హత్యల నివారణ కు జిల్లా కలెక్టర్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీలతో ఉంటే సమాజం కూడా అదే రకమైన వాతావర ణాన్ని కల్పిస్తుందని అన్నారు. అందరూ నీతి నిజాయితీలతో పనిచేస్తే సమాజం అటువంటి పరిస్థితులే అందరికీ మిగతా 2లో..



## అభినందనలు.. ఆత్మీయ పలకరింపులు

- పొంగులేటిని కలిసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్నా.. మీతో చర్చిస్తానని హామీ..

(ఖమ్మం-కెరటం న్యూస్) :

**కలకాలం మీ వెంటే** ఉంటామని.. మీ అడుగు జాడల్లోనే పయనిస్తామని... భవిష్యత్తు రాజకీయాలకనుగుణంగా మీరు తీసుకునే నిర్ణయమే మాకు శిరోధార్యమని పేర్కొంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేకమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో తరలివచ్చి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా మిగతా 2లో..





## టీఎన్జీవోస్ అనుబంధ సంఘం ఏఈవోస్ ఫోరమ్ ఎన్నిక ఏకగ్రీవం

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

**ఖమ్మం జిల్లా అగ్రికల్చర్** ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ ఫోరమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ ,జిల్లా కోశాధికారి భాగం పవన్ లు వ్యవహరించియారు. నూతన కార్యవర్గం టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులను మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మూడు నెలలకోసారి తప్పనిసరిగా కార్యవర్గ సమావేశాలు నిర్వహించాలని కోరారు.తోటి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించాలని తెలిపారు.జిల్లాలో ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ మనకు అండగా ఉన్నారని అన్నారు.అదేవిధంగా ఉద్యోగులను తన కుటుంబ సభ్యులుగా భావించి,ఉద్యోగుల సమస్యల పట్ల తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించే జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.గౌతమ్ గారు ఉద్యోగులకు అండగా ఉంటున్నారని ,ఉద్యోగులు కూడా అదేవిధంగా ప్రజల పట్ల జవాబుదారీగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు. అనంతరం ఏఈవోస్ ఫోరమ్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు.

**ఏఈవోస్ ఫోరమ్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గం..:** అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ అఫిసర్స్ అసోసియేషన్ (ఏఈవోస్) ఫోరమ్ అధ్యక్షులుగా షేక్.నాగుల్ మీరా, కార్యదర్శిగా బి.శ్రీకాంత్, మిగతా 2లో..







# ఖమ్మంను అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

(మొదటి పేజీ తరువాయి..)

కల్పిస్తుం దని దీంతో సమాజమంతా సుఖసంతోషాలతో నిండిపోతుం దని అన్నారు. ఏ విత్తనం వేస్తే అదే చెట్టు మొలకెత్తుతుంనే సామెతను ఉటంకిస్తూ న్యాయమూర్తి అవినీతి రహిత సమా జాన్ని నిర్మించాలంటే ముందు వ్యక్తి అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలె గ్జాండర్ చివరి మాటలను ఉటంకిస్తూ, వెళ్లెప్పుడు ఏమి పట్టుకుపోలేమని, డాక్టర్లు మనలను కాపాడలేరని, సంపాదిం చినదంతా మన వెంట రాదని అన్నారు. మనం మంచిగా ఉంటే మంచితనానికి ప్రతిగా మంచితనమే లభిస్తుందని అన్నారు.న్యాయమూ ర్తుల ఒకానొక సమావేశంలో ఒక కేరళ న్యాయమూర్తి తమ రాష్ట్రంలో అవినీతి ఉండదని సగర్వంగా ప్రకటించారని, అటువంటి ఉత్తమ లక్ష్యం దిశగా మనందరం పయనించాలని ఆయన ఉద్బోదించారు. వరకట్న దురాచారా న్ని రూపుమాపాలని మగ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ తమ పిల్లవానికి కట్నం తీసుకోమని ప్రతి న పూనాలన్నారు. భ్రూణ హత్య మహా పాపమని, అది నేరమని అన్నారు. ఆడపిల్ల ని కాపాడుకోవాలన్నారు. భ్రూణ హత్య చేస్తే శిక్షించబడతారని ఆయన తెలిపారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, దేశంలో టాప్ 5 వ్యక్తుల్లో మనమున్నామని, 95 శాతం వాళ్ళ డబ్బుతో మనం ఈ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఆశ మానవ స్వభావమని అదే అవినీతికి మనిషిని ప్రేరేపిస్తుందన్నారు. మనిషి యొక్క వ్యక్తిత్వం వెలకట్టలేనిదని కాబట్టి అవినీతికి పాల్పడి, దానికి విలువ నిర్ణయించవద్దని ఆయన కోరారు. విలాసవంతమైన జీవితంలో సౌకర్యం ఉండవచ్చేమో కానీ నీతివంతమైన జీవితంలో సంతృప్తి నిశ్చయంగా ఉంటుందన్నారు. మనిషికి గౌరవప్రదమైన జీవితం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మనం తప్పు చేస్తే సమాజం సహించదని ఆయన అన్నారు. ధైర్యంగా ఉండాలంటే తప్పు చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. నేను అమ్మకానికి లేను.. నా విలువ అమూల్యమని అనుకుంటే అవినీతికి పాల్పడమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, న్యాయమూర్తులు ఎన్. సంతోష్ కుమార్, ఎం. ఏ. జావిద్ పాషా, ఆశారాణి, ఆశాలత, మౌనిక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్, ఐడిఓసికి వచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి పుష్పగుచ్ఛ%శీ% తో స్వాగతం పలికి, ఐడిఒసి ప్రత్యేకతలు వివరించారు. మూడు ఫ్లోర్లలో ఉన్న అధికారులు, సిబ్బంది కార్యాలయాలను చూపించారు. ఐడిఒసి లో 40 శాఖల కార్యాలయాలు నిర్వహణలో ఉన్నట్లు, 1000 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు కలెక్టర్ ప్రధాన న్యాయమూర్తికి వివరించారు.



## అభినందనలు.. ఆత్మీయ పలకరింపులు

(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్న తొలుత మీతోనే చర్చిస్తానని వారికి స్పష్టం చేశారు. అనంతరం వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణిని అభినందించారు. ముస్లిం మహిళలు పొంగులేటికి ఇమామ్ జమ్ కట్టి ఎల్లప్పుడు మీ వెంటే ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాల, చర్చిల నిర్మాణ నిమిత్తం విరాళాలను అందజేశారు.





## లాండ్రి షాపులకు కరెంటు బిల్లుల సమస్య పరిష్కరించాలి

**- విద్యుత్ నియంత్రణ మండలికి సమైక్య రజక సంఘం వినతి**

(ఖమ్మం-కెరటం న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకుల లాండ్రి షాపులకు ప్రతి నెల 250 ఉచిత విధ్యుత్ అమలులో భాగంగా గత కొన్ని నెలలనుండి 250 యూనిట్లు లోపు కరంటు వాడుకున్నా వేలల్లో బిల్లులు లు వస్తున్నాయని ఈ సమస్య ను పరిష్కరించాలని కోరుతూ సమైక్య రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఎన్ఎస్పి క్యాంప్ నందుగల డిపిఆర్సి భవన్ నందు రాష్ట్ర విధ్యుత్ నియంత్రణ మండలి అధ్యక్షులు తన్నీరు రంగారావు, విధ్యుత్ శాఖ ఏండి మనోహర్రావు, బండారు కృష్ణయ్య లకు వినతిపత్రం అందజేసారూ ఈ సందర్బంగా నాయకులు సమస్య ను వివరించారు. లాండ్రి షాపు ల విధ్యుత్ కనెక్షన్ తొలగించకుండా చూడాలని, రజకులు వాడుకున్న జు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతీ నెల విధిగా విధ్యుత్ శాఖ కు సబ్సిడీ వచ్చేట్లుగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో లాండ్రి షాపుల సంఘం కన్వీనర్ పంతంగి రవి కుమార్, అపార్ట్మెంట్ల వాచ్మెన్ ల సంఘం నగర గౌరవ అధ్యక్షులు తెనాలి వీరబాబు, త్రీ టౌన్ అధ్యక్షులు గడ్డం ఉపేందర్, కార్యదర్శి భాతరాజు కనకయ్య, నాయకులు కుమ్మరికుంట్ల కైలాష్, లింగంపల్లి సైదులు, తెనాలి నరసింహారావు, మాచర్ల భద్రయ్య, దేవరకొండ మధు, పావురాల నాగరాజు, దొనపల్లి యాదగిరి పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ అనుబంధ సంఘం ఏఈవోస్ ఫోరమ్ ఎన్నిక ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి..)

అసోసియేట్ ప్రెసిడెంట్ గా యం.వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్లుగా ఆర్.బాలకృష్ణ, యం.ఆదర్శ్, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్‌గా ఎండి.అఫ్రీన్, జాయింట్ సెక్రెటరీలుగా జి.దీపక్ రెడ్డి,ఎస్.సైదులు, జాయింట్ సెక్రెటరీ ఉమెన్‌గా కె. ప్రతిభా,ట్రెజరర్ గా బి.మహీం, పబ్లిసిటీ సెక్రెటరీగా యు.హర్ష వర్ధన్, అర్గనైజింగ్ సెక్రెటరీగా యు. శివకృష్ణ, ఈసీ మెంబర్లుగా ఎ. వాసంతి, కె.శ్రీకాంత్, వై.బాలకృష్ణలు, ఈసీ మెంబెర్ ఉమెన్‌గా యం.శ్రీ కావ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికయిన అధ్యక్ష,కార్యదర్శులకు అఫ్జల్ హసన్ గారు నియామక పత్రాలు అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా ,స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను,ట్రెజరర్ భాగం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్తంబాద్రి గ్రామీణ కళామేళా-2023 ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభం

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

ఖమ్మం నగరంలో విడివోస్ కాలనీ టి.ఎన్.జి.వోస్ ఫంక్షన్ హాల్ నందు నాబార్డ్ - తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం హైదారాబాద్ వారి సహకారంతో జాగృతి సంస్థ నిర్వహణలో స్తంబాద్రి గ్రామీణ కళామేళా - 2023 స్వయం సహాయక సంఘాల వస్తుల ప్రదర్శన మరియు అమ్మకల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ బొల్లా శ్రీనివాసులు పాల్గొని శనివారం జ్యోతి ప్రజ్వలన , రూబెన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ ఏ టైప్ ఆఫ్ వస్తువులను కొనుగోలుదారుడు అడుగుతాడో వటికి అనుగుణంగా అద్భుతంగా , అందంగా , ఆకర్షణీయంగా మరియు నాణ్యత కలిగిన వటిని అందించి కస్టమర్ యొక్క మనలను పొందాలని , ఒకసారి వచ్చినా కస్టమర్లు మళ్లీ మళ్లీ వచ్చే విధంగా మన ప్రోడక్ట్ ఉండాలని సూచించారు . స్వయం సహాయక సహకారల సంఘాలు మరింతగా మన సంస్థ ముందుకు పోవడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు .1987లో ఈ సంస్థ స్థాపించారని అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మందికి జీవన ఉపాధి కలిగించిందని పేర్కొన్నారు . స్టేట్ లెవెల్ నుండి నేషనల్ లెవెల్ వరకు మనం తయారుచేసిన స్వయం ఉత్పత్తులను అందించడానికి మనవంతుగా కృషి చేయాలి అన్నారు . గత నాలుగు సంవత్సరాలు నుండి ఖమ్మంలో నాలుగు కళామేళా నిర్వహించామని తెలియజేశారు . ఈ సారి 25 స్టార్ లు ఉన్నాయన్నారు . ఇండస్ డిపార్ట్మెంట్ ద్వారా ఒక లక్షల నుండి 50 లక్షల యూనిట్ వరకు డిఆర్డిఏ మరియు ఇతర బ్యాంకుల ద్వారా లోన్లలను తీసుకుని ఈఎంఐ ద్వారా కట్టే అవకాశం ఉందని 25% నుండి 40 శాతం వరకు ప్రభుత్వం రాయతీస్తుందని మనం కట్టేది ఐదు శాతం అని తెలిపారు . కావున సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వయం ఉపాధి కలిగి ఉండాలని కోరారు . చేతి వృత్తిదారులు స్వయంగా ఎదగాలని ఉద్దేశంతోనే ఈ సంస్థ స్థాపించారని అన్నారు . ఈ సందర్భంగా వచ్చిన అతిథులను పూల బొకే ఇచ్చి ఘనంగా శాలువతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీమ్ బి .శ్రీనివాసులు , డిడిఎం సుజిత్ కుమార్ , డిఆర్డిఏ ఏపిడి జయశ్రీ , ఎస్బిఐ ఎల్డిఎం శ్రీనివాసరావు , జంత్సిక్ పవన్ కుమార్ , అగ్రికల్చర్ జేడీ విజయ నిర్మల , డిడబ్ల్యూ ఓ సంధ్యారాణి , హార్టికల్చర్ డిహెచ్ఎస్ఓ అనసూయ , జాగృతి సాంస్థ సెక్రటరీ ఎం . కుముడిని , కో ఆర్డినేటర్స్ రాజేష్ , కొండల రావు , మాధవి తదితరులు పాల్గొన్నారు .



## నాగమ్మ మృతికి సీపీఎం రాష్ట్ర నాయకులు సంతాపం

(ఖమ్మం-కెరటం న్యూస్) :

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పి. సోమయ్య గారి మాతృమూర్తి పోలేపల్లి నాగమ్మ (93) ఈ రోజున అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియ చేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ఆమె మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ మరియు పార్టీ యితర జిల్లా నాయకులు వున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం పార్టీ ఆర్గనైజర్‌గా పి. సోమయ్య పని చేసే సమయంలో నాగమ్మ గార్లలో ఉండేవారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కమ్యూని స్టులకు, దళ సభ్యులకు భోజనాలు పెట్టేవారు. గాదే పాడు గ్రామానికి వచ్చే దళ సభ్యులకు భోజనాలు పెడుతున్నారని తెలిసిన పోలీసులు నాగమ్మను పిలిచి గర్భవతి అని కూడా చూడకుండా చిత్ర హింసలు పెట్టారని ఈ విషయం గాదేపాడు చుట్టుపక్కల గ్రా మాల ప్రజలందరికీ తెలుసని అన్నారు. అట్టి దెబ్బల కు నొప్పులతో రెండు మూడు రోజులలో నొప్పుల తోనే డెలివరీ అయినట్టు, ఆ గర్భంలోనే తన మొదటి కుమారుడు అయిన ఈనాటి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య జన్మించినట్లు నాగమ్మ గుర్తు చేసేవారన్నారు. ఈ విధంగా ఆ రోజులలో పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు అనేక విధాలుగా సేవలు అందించిన నాగమ్మ అనేక మంది కార్యకర్త లకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆమె సంతానం కూడా కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఉద్యమంలో వామపక్ష భావజాలంతో పనిచేస్తున్నారని అన్నారు. ఆమె మృతికి సంతాపం, వారి కుటుంబానికి సాను భూతి తెలియజేస్తున్నట్లు నున్నా నాగేశ్వరరావు తెలిపారు.



## అంకిత వెంకన్న ఆశయాలను కొనసాగిద్దాం

**- సిపిఎం జిల్లా నాయకులు శ్రీనివాసరావు**

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) : అమరజీవి కామ్రేడ్ అంకిత వెంకన్న గారి ఆశయాలను కొనసాగిద్దాం అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రకాష్ నగర్ లో అంకిత వెంకన్న స్థూపం వద్ద ప్రథమ వర్ధంతి జరిగింది ఈ సందర్భంగా ముందుగా సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు జండా ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభకు సిపిఎం నాయకులు నాయిని నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకన్న గారు తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను ఈడ లేదని ప్రకాష్ నగర్ ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమొచ్చినా సరే ఆ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా దరఖాస్తులు రాసేవారని అలాగే కార్యకర్తలను అంటిపెట్టుకొని ఉన్నారని ఆయన అన్నారు ఈరోజు జరిగిన ప్రథమ వర్ధంతిలో పాల్గొన్నవారు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, తుషాకుల లింగయ్య,పత్తిపాక నాగ సులోచన, షేక్ హిమామ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు మద్ది సత్యం,సోమవారపు సుధీర్ కుమార్, ఎస్కే బాబు, సిఐటియు ఖమ్మం త్రీ టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్, శాఖ కార్యదర్శి పేరుబోయిన విష్ణుమూర్తి, గౌరబోయిన ఉప్పలయ్య, నల్ల మాస వీరస్వామి, గణపనేని పున్నయ్య, ఎస్ నాగేశ్వరరావు, తీగల ఉపేందర్, అంకతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో పర్యటించిన రాంమ్మూర్తి నాయక్..

(వైరా-కెరటం న్యూస్) : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా మండల పరిధిలోని వైరా మున్సిపాలిటీలోని నాలుగో వార్డు నందు పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీ ధరావత్ రాంమ్మూర్తి నాయక్ గారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని మోటర్ పేట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బూరి యాకోబ్ కుమారుడైన క్రీ" శే" అబ్బురి కాంతయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరియు ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ నాయకులు యామాల పరమేశ్వరరావు గారిని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు, కట్ల సంతోష్, రేచర్ల రాముడు, రేచర్ల పుల్లయ్య, ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ వీరబాబు,వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల రత్తయ్య, మాజీ వార్డ్ మెంబర్ గుడిమల్ల భాస్కర్, యామాల భాస్కర్, పాణెం భాస్కర్, గుత్తికొండ సుదర్శన్, యామాల కిరణ్, అంబటిపూడి నాగరాజు, పాణ్యం బాలరాజు, బండ్ల కృష్ణ మరియు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# తాతా నిఖిల్ చౌదరికి పలువురి నివాళి..



(వనం నాగయ్య-కెరటం న్యూస్) : ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నగారి కుమారుడు తాతా నిఖిల్ చౌదరి అకాల మృతికి ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌తో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల వెంకట శేషగిరి, తదితరులు శనివారం నివాళులు అర్పించారు. తిరుమలాయ పాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో తాతా మధుసూదన్ సోదరుని గృహంలో నిఖిల్ చౌదరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న నిఖిల్‌ను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించడం అత్యంత దారుణమని వారు గద్గద స్వరంతో అన్నారు. విధి నుండి ఎవరూ తప్పించుకోలేరని జరిగిన విషాదం పూడ్చలేనిదని తాతా మధుసూదన్‌ను, ఆయన సోదరుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు, తదితరులు నిఖిల్ చౌదరికి నివాళులు అర్పించారు. కాగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుని కుటుంబంలో జరిగిన విషాధం గురించి తెలుసుకున్న పలువురు రాజకీయ, వివిధ సామాజిక వార్గలకు చెందిన ప్రముఖులు, అధికారు లు, ప్రజాప్రతినిధులు ఫోన్‌లో తాతా మధును, ఆయన సోదరుని పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

### నిఖిల్ కుటుంబానికి కలెక్టర్ పరామర్శ..

(తిరుమలాయపాలెం-కెరటం న్యూస్) : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబ సభ్యుడైన తాతా నిఖిల్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే. శనివారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పిండిప్రోలు గ్రామంలోని వారి గృహంలో ఏర్పాటు చేసిన నిఖిల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నిఖిల్ తల్లిదండ్రులు విశ్వేశ్వరరావు, నాగమణి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సానుభూతి తెలిపిన వారిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, విత్తన అభివృద్ధి రాష్ట్ర చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జేసీ మధుసూదన్ రావు, మండల అధికారులు ఎంఆర్ఓ డి.పుల్లయ్య, ఎంపీడీఓ జయరాం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబానికి ప్రముఖుల పరామర్శ..

బెంగళూరు నగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడైన కీర్తిశేషులు తాతా నిఖిల్ బెంగళూరులో సాఫ్ట్ వేర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో



తాతా నిఖిల్ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వివిధ ప్రముఖులు పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి నివాసంలో కీర్తిశేషులు తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటనలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఆయన సోదరుడు విశ్వేశ్వర రావు, నాగమణి దంపతులను ప్రముఖులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ గారు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు గారు, రాష్ట్ర విత్తన అభివృద్ధి శాఖ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారు, జేసీ మధుసూదన్, నాయకులు సిపిఎం నాయకులు తాతా భాస్కర్ రావు గారు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, దూదిమెట్ల శ్రీనివాస్ , వార్డ్ మెంబర్ చామకూరి కిరణ్ తహసిల్దార్ డి. పుల్లయ్య, ఎంపీడీవో జయరాం నాయక్, పంచాయతీ కార్యదర్శి బాలాజీ తదితరులు ఉన్నారు.

## కేరళలోని కన్నూరులో దక్షిణ భారత రైతు సంఘాల సమావేశం

**తెలంగాణ పథకాలపై విస్తృత చర్చ..**

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) : కేరళ రాష్ట్రం కన్నూరు జిల్లాలోని చెఋపూజా పట్టణంలో దక్షిణ భారతదేశ రైతు సంఘాల సమావేశం రెండు రోజుల పాటు ఈనెల 20,21 తేదీలలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాకేష్ తికాయత్ సంయుక్త కిసాన్ మోర్చాలు నాయకులు బీకేయూ అధికార ప్రతినిధి పాల్గొన్నారు . దక్షిణ భారత దేశ రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు అధ్యక్షత వహించారు. తెలంగాణ నుండి ఖమ్మం జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు తమిళనాడు నుండి ఏఎస్ బాబు వీకేఎస్ కే సెంథిల్ కుమార్ ఈషాన్ , వి. సామినాథ్ కర్ణాటక రైతు రాజ్య అధ్యక్షులు బనవరాబ్ కేరళ నుండి జోసఫ్ యం పుత్తుసెర్రీ మాజీ ఎమ్మెల్యే జాన్ పాల్గొని ఆయా రాష్ట్రాల సమస్యలు చర్చించి, అన్ని రాష్ట్రాలలో తెలంగాణ మోడల్ రైతు పథకాలు అమలు కొరకు కార్యచరణ రూపొందించి , ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. వచ్చేనెల 19న చెన్నైలో మరొకమారు కలిసి కార్యచరణ సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు. దేశాలలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతుబంధు, రైతు బీమా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉచిత విద్యుత్తు, పంట కొనుగోలు పథకాలు సమర్ధంగా అమ లు చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి అభినందనీయుడని రాకేష్ తికాయత్ అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు తమిళనాడు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించారు.



**పార్లమెంటరీ స్థాయీ సంఘ సభ్యుడి హెూదాలో**

## ఎంపీ నామ పర్యటన

**పలు అంశాలపై ఎంపీ నామ కీలక సమీక్షలు**

(ఖమ్మం-కెరటం న్యూస్) : ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కమిటీ సభ్యుడి హెూదాలో లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు దేశంలోని ముంబాయి, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల్లో అధ్యయన పర్యటనలో భాగంగా విస్తృతంగా పర్యటిస్తూ, పలు శాఖల ఆర్థిక అంశాలకు సంబంధించిన కీలక అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, సమీక్షిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ముంబాయిలో పర్యటించారు.

ఈ సందర్భంగా బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన కార్యకలాపాలు,బ్యాంకింగ్ సెక్టార్ పనితీరు తదితర అంశాలపై బ్యాంక్ ఛైర్మన్, సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశమై, కూలంకషంగా సమగ్రంగా సమీక్షించి, చర్చించారు. 19న వ్యవసాయ రుణ విధానం తదితర అంశాలపై చర్చించారు. ఈనెల 23న గుజరాత్ లోని గాంధీనగర్ సందర్శించి, పలు కీలక అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశమై, చర్చించి, సమీక్షిస్తారు.

ఈ అధ్యయన పర్యటనలో పార్లమెంటరీ స్థాయీ సంఘ సభ్యులు, పలు శాఖల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.



## సీపీఎం సీనియర్ నాయకులు ఎట్టి ముత్తయ్య మృతి

(కారేపల్లి-కెరటం న్యూస్) :

బాజుమల్లయి గూడెం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కడవరకు ఎర్రజెండాకు అంకితమై జీవించిన ఎట్టి ముత్తయ్య అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా శనివారం అతని మృతికి సింగరేణి సిపిఎం మండల కమిటీ వైపు నుంచి ముత్తయ్య మృత దేహంపై జెండా కప్పి దండ వేసి మౌనం పాటించి నివాళులర్పించింది. సీనియర్ నాయకులు మద్దేల నాగయ్య,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జ రామారావు, సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి ముత్తయ్య సిపిఎం అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని వారి మృతి ప్రజా ఉద్యమాలకు పోడు పోరాటాలకు గ్రామ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు ప్రజలకు సేవ,ఎర్రజెండా చూపిన ఆశ య బాటలో నడవడం ద్వారా పాలకుల అవలంబి స్తున్న మతోన్మాద ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరే కంగా ప్రజలను నడిపించి చైతన్యపరిచి ప్రజా ఉద్యమాలు నిర్మించడమే నేటి యువత కర్తవమని అప్పుడే ఎట్టి ముత్తయ్యకు నిజమైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ధారావత్ సైదులు, శాఖ కార్యదర్శులు వల్లబోయిన కొండలరావు మాలోతు రామకోటి సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మ య్య ఏర్పోర్ట్ భద్రయ్య ఏరిపోతు నాగయ్య, పోతు రాజు, చందర్రావు, ఎస్ కే సైదులు, సురభి నరేష్, అజ్మీర శోభన్ బాబు,మోకాళ్ళ రాములు, మోకాళ్ళ లక్ష్మణరావు, కొండం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు మోకాళ్ళ రజిత ఎట్టి నవ్య,బుగ్గ చంద్రయ్య, ఎఫ్ ఆర్ సి కార్యదర్శి బుగ్గ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్, అజయ్ కుమార్ చిత్రపటాలకు పాలభిషేకం

(ఖమ్మం-కెరటం న్యూస్) :

180 కోట్లతో మున్నేరుపై నూతన బ్రిడ్జి మంజూరు చేసినందుకు నగరం కాల్వడ్డు మున్నేరు బ్రిడ్జి ప్రాంతంలో వరాల దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమం త్రీ టౌన్ మైనార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు . ముఖ్యఅతిథిలుగా 47 డివిజన్ కార్పొరేటర్ మాటేటి అరుణా , నాగేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు ఎండి అన్వర్ ఖాన్, మైనారిటీ 3 టౌన్ కన్వీనర్ షేక్ యాకూబ్ బాబా, యువజన విభాగం 3 టౌన్ ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు షేక్ జానీ, మాటేటి రామారావు, మస్తాన్ భాయ్, ఇజార్ భాయ్, యాకుబ్ పాషా, డివిజన్ అధ్యక్షులు చిన్నం మల్లేశం పాల్గొన్నారు.



# సభ విజయవంతంలో నామ కీలక భూమిక

**- అందరి సహకారంతో సభ సక్సెస్**

**- అందరికీ కృతజ్ఞతలు : నామ**





(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు, సభ ఇన్చార్జి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో దేశం అబ్బుర పడేలా టీఆర్ఎస్ ఆవిర్భావ సభ మహోద్భుతంగా సక్సెస్ చేయడంలో పార్టీ లోక్ సభా పక్ష వేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వామ నాగేశ్వరరావు అందరి సమష్టి, సహకారంతో విశేష కృషి చేశారు. జనవరి 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకు కూడా ఎంపీ నామ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వంతో కలిసి విస్తృతంగా పర్యటించి, జన సమీకరణకు నాయకత్వాన్ని అన్ని విధాలా ప్రేరేపించారు. కదలించారు. నామ పక్కా ప్రణాళికతో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో దావాణంలా పర్యటించి, జన సమీకరణకు స్థానిక నాయకత్వాన్ని సమాయత్తం చేశారు. పక్కా వ్యూహంతో పని చేసి, సభ అన్ని విధాలా సూపర్ సక్సెస్ కావడంలో నామ నఫలీకృతులయ్యారు. తన్నీరు హరీష్ రావుతో పాటు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ ఎంపీలు బండి పార్ధసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, లావుడ్యా రాములు నాయక్, సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజు సహకారంతో ముందుకెళ్లి, ఆయా నియోజక వర్గాల్లో సుడిగాలి పర్యటనలు జరిపి, పెద్ద ఎత్తున సభ సన్నాహక సమావేశాలు ఇబ్బడిముబ్బడిగా నిర్వహించి, జన సమీకరణకు నాయకత్వాన్ని సన్నద్ధం చేశారు. వెళ్లిన ప్రతి చోట స్థానిక ఎమ్మెల్యే నిర్దేశకత్వంలో స్థానిక నాయక ్త్వం సహకారం, చొరవతో పెద్ద ఎత్తున జనసమీకరణకు నామ కృషి చేశారు. అంతేకాకుండా స్థానిక నాయకులందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, వారిని సమన్వయపర్చి, సమైఖ్య పర్చి సభకు సమాయ త్తపర్చారు. ఖమ్మంలో తొలి బీఆర్ఎస్ నభ నిర్వహణకు సీఎం కేసీఆర్ మూహుర్తం ఖరారు చేయగానే ఎంపీ నామ ఖమ్మంలో పూర్తిస్థాయిలో మకాం పెట్టి, సంక్రాంతి పండుగ రోజుల్లో కూడా మండలాలకు వెళ్లి, జనం మధ్యలోనే గడిపారు. వారి మధ్యే ఉంటూ జన సమీకరణకు విశేషంగా శ్రమించారు. దాదాపు వారం రోజులు పాటు కీలక బాధ్యతలు తీసుకుని, ప్రజలతో ఉండి, సభ విజయవంతంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. తొలి రోజు ఎంపీ నామ పాలేరు నియోజకవర్గంలో పర్యటించి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకత్వంతో సమావేశమయ్యారు. తర్వాత ఖమ్మంలో మంత్రి క్యాంప్ కార్యాలయం, వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మధిరలో వానవీ కళ్యాణ మండపం, సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, నత్తుపల్లి మామిడి తోట, కొత్తగూడెం ఎమ్మెల్యే స్వగృహం తదితర చోట్ల ఆయా మండలాల నాయకత్వం, ప్రజా ప్రతినిధులతో ఎంపీ నామ స్వయంగా భేటీలు జరిపి, జన సమీకరణకు వారిని సమాయత్తం చేశారు. అంతేకాకుండా సత్తుపల్లి ఎమ్మెల్యేను సైతం వెంటబెట్టుకుని, గండుగులపల్లి వెళ్ళి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి, జన సమీకరణపై పూర్తి స్థాయిలో చర్చించడమే కాకుండా సత్తుపల్లి మామిడి తోటలో జరిగిన సన్నాహక సమావేశానికి తుమ్మలతో సహా హాజరై, స్థానిక నాయకత్వంతో చర్చించారు. ఎంపీ నామ సమిష్టి సహకారంతో గండుగులపల్లిలో తుమ్మల ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు.

తుమ్మల పార్టీ సన్నాహక సమావేశాలకు హాజరు కావడంతో పాటు పాలేరు నియోజకవర్గం నుంచి ఖమ్మంలో జరిగిన సన్నాహక సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై, ఐక్యత చాటారు. ఎంపీ నామ తన పర్యటనల ద్వారా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులు, నేతలందరిలో నూత నుత్సాహం నింపారు. రాష్ట్ర మంత్రులు హరీశ్ రావు,ప్రశాంత్ రెడ్డి, వైరా నియోజకవర్గ ఇన్చార్జులు శ్రీధర్ రెడ్డి, క్రాంతి కిరణ్ ( ఎమ్మెల్యే) తో కలిసి, ఖమ్మం, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, మధిర తదితర ప్రాంతాల్లో పర్యటించి, స్థానిక నాయకత్వాన్ని ముందుకు నడిపించారు. ర్యాలీలు నిర్వహించి, సభ విజయవంతానికి శక్తివంచన లేకుండా శ్రమించారు. అన్ని నియోజక వర్గాల్లో నాయకులంతా సమిష్టిగా పని చేసేలా అందర్నీ ఒక తాటి మీదకు తీసుకువచ్చారని చెప్పవచ్చు. నామ మండలాలకు, గ్రామాలకు వెళ్ళినప్పుడు స్థానిక ముఖ్య నాయకులంతా ఏకతాటిపైకి వచ్చారు. అలాగే నభ విజయవంతానికి భారీ ఎత్తున జనాన్ని సభకు తరలించుకు వచ్చారు. నామ ఎంతో వ్యూహాత్మకంగా ఆయా నియోజకవర్గాల్లో పర్యటించి, సన్నాహక సమావేశాలను నిర్వహించి, అంతా సమన్వయంతో ముందుకు నడిచేలా నామ కృషి చేశారు. ఎక్కడికి వెళ్ళినా నామకు స్థానిక నాయకత్వం ఆప్యాయతతో ఘన స్వాగతం పలికి, ఆదరించారు. కేసీఆర్ వెంటే నడుస్తామని భరోసా ఇచ్చారు. 18న సభకు భారీ ఎత్తున జనం తరలిరావడంతో నామ కృషి ఫలించినట్లయింది. సభ అనంతరం రాత్రి ఇంటి వద్ద రాజ్యసభ ఎంపి బండి పార్ధసారధిరెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధునూధన్ తదితర నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, సంబురాల్లో నామ పాలుపంచుకున్నారు. సభ ఊహించని విధంగా చరిత్రలో నిలిచే పోయే విధంగా సక్సెస్ చేసినందుకు ఎంపీ నామ ప్రజలకు, సహరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి కృషి చేయడం వల్లనే సీఎం కేసీఆర్ ఎంపీ నామకు ప్రత్యేకించి, ఫోన్ చేసి, అభినందించారు. ఖమ్మం నభ స్ఫూర్తితో భవిష్యత్ లో కూడా పని చేయాలని కేసీఆర్ నామతో అన్నారు.

# కంటి వెలుగుపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



(ఖమ్మం-కెరటం న్యూస్) :

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శికి జనవరి 19, 20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజుల్లో 3,82,616 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 99,968 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేశామని అధికారులు వివరించారు. కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9-15 లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్ లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహించిన 2 రోజులు క్యాంపులో 11 జిల్లాల పరిధిలో 53% పైగా కళ్ళద్దాల పంపిణీ/ఆర్డర్ అవసరం అయ్యాయని సీఎస్ తెలిపారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రాబోయే 15 రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాల ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకొని చిన్న, చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్ ను కలెక్టర్ లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారిగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 55 బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 13,673 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి 4270 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందించామని అన్నారు. సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.